IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

https://epaper.suryavastavam.com
సంపుటి 1 | సంచిక 38
ఆదివారం | 14 జూలై 2024 | విజయవాడ
పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



## రాహుల్ గాంధీ యొక్క పరిణతి చెందిన సందేశం

"జీవితంలో గెలుపు ఓటములు జరుగుతూ ఉంటాయి. స్మ్రతి ఇరానీ గురించి అవమానకరమైన పదజాలం ఉపయోగించడం మానుకోవాలని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. స్మృతి ఇరానీ లేదా మరే ఇతర నాయకుడినైనా సరే, అవమానించడం బలహీనతకు సంకేతం, బలానికి కాదు". అని తమ పార్టీ కేడర్‌కు సంకేతాలు ఇచ్చారు. దీంతో పార్టీ నేతలు, అభిమానులు రాహుల్ గాంధీ గారికి శత కోటి వందనాలు అని సోషల్ మీడియాలో వైరలవుతోంది.



కొత్త భవనాలకు

## లీకేంటి?

**మీ ఇళ్లను ఇలానే కట్టుకుంటారా?**

**పనులు నాణ్యంగా జరగాలి**

**పాలకొల్లులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ తీరుపై మంత్రి నిమ్మల తనిఖీ**

**పాలకొల్లు, జులై 13 (సూర్య వాస్తవం):** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో వంద పడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణాల్లో లోపాలపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఆస్పత్రి కొత్త భవనాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అధికారుల తీరుపై మండి పడ్డారు. శ్లాబ్ నుంచి లీకవుతున్న వర్షపు నీరు, నిల్వ నీటిని చూసి అసహనం వ్యక్తం చేశారు. మీ ఇళ్లను కూడా ఇలాగే కట్టుకుంటారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారిం దని, పనులన్నీ నాణ్యతతో జరగాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జగన్ ఐదేళ్ల పాలనా విధ్వంసం నూతన భవన నిర్మాణాల్లోనూ కనిపించిందని పేర్కొన్నారు. ఏడాదిలో పూర్తి కావాల్సిన పనులు ఐదేళ్లు అయినా గత ప్రభుత్వం పూర్తి చేయలని విమర్శించారు. అనంతరం పనులు జరుగుతున్న తీరు ను కలెక్టర్, వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఫోన్‌లో వివరించారు.

## ఏపీలో 37 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ

### - ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్

**అమరావతి, సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత భారీగా ఐపీఎస్‌లను బదీలీలు చేస్తూ తన మార్కును చాటుకోంటుంది. శ్రీకాకుళం ఏస్పీగా కేవీ మహేశ్వర్‌రెడ్డి - విజయనగరం ఎస్పీగా వకుల్ జిందాల్ - అనకాపల్లి జిల్లా ఎస్పీగా ఎం.దీపిక - సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న - పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్వీ మాధవరెడ్డి - కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్ - గుంటూరు జిల్లా ఎస్పీగా ఎస్.సతీశ్ కుమార్ - అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దార్ - విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా తుహిన్ సిన్హా - పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ ఆస్మీ -తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా డి.నరసింహ కిషోర్ - అన్నమయ్య జిల్లా ఎస్పీగా వి.విద్యా సాగర్ నాయుడు - కోనసీమ జిల్లా ఎస్పీగా బి.కృష్ణారావు - కృష్ణజిల్లా ఎస్పీగా ఆర్.గంగాధర్ రావు - ఏలూరు జిల్లా ఎస్పీగా కె.ప్రతాప్ శివకిషోర్ - పల్నాడు జిల్లా ఎస్పీగా కె.శ్రీనివాస రావు - ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్‌గా మల్లికాగార్గ్ - ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏ.ఆర్.దామోదర్ - కర్నూలు జిల్లా ఎస్పీగా జి.బిందు మాధవ్ - నెల్లూరు జిల్లా ఎస్పీగా జి.కృష్ణకాంత్ - నంద్యాల జిల్లా ఎస్పీగా అధిరాజ్ సింగ్ రానా - కడప జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్ రాజు - అనంతపురం జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ - తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్.సుబ్బారాయుడు - ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగానూ సుబ్బారాయుడుకు అదనపు బాధ్యతలు - ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా (శాంతిభద్రతలు) గౌతమీ శాలి - ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవి - డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని రఘువీరారెడ్డి, సిద్ధార్థ్, సుమిత్ సునీల్,ి.జగదీశ్, ఎస్.శ్రీధర్, సత్తిబాబు, రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హాఫీజ్‌కు ఆదేశించారు.



## కోతలు లేకుండా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు

### -తల్లికి వందనం కింద ఇస్తాం

### -ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి, సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి:** ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం కింద ఇస్తామని ప్రకటించారు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు. ఇవాళ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి కోతలు లేకుండా తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందన్నారు. పండుగ వాతావరణంలో తల్లికి వందనం కార్యక్రమం త్వర లో చేపడతామని హామీ ఇచ్చారు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు. అబద్దాలకు, అసత్యాలకు రాష్ట్రంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో వైసీపీ పేటంట్ పొందిందన్నారు. 2019లో వచ్చిన మూడంకెల సీట్లు 2024లో డబల్ డిజిట్ కు పడిపోయినా వైసీపీకి బుద్ధి రాలేదని చురకలు అంటించారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాకుండానే ఫించన్, ఇసుక, తల్లికి వందనం వంటి పథకాలపై విష ప్రచారం మొదలుపెట్టిన వైసీపీకి ఈసారి సింగిల్ డిజిట్టే అని చురకలు అంటించారు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.తల్లికి వందనం పై విష ప్రచారం చేస్తున్న జగన్ రెడ్డి, సాక్షిలో రాసిన భారతి రెడ్డికి అర్ధమయ్యే భాషలో చెప్పిన మంత్రి నిమ్మల రామానాయుడు.. ఇంకా అర్ధం కాకపోతే, అసెంబ్లీకి ఎలాగూ రావు కదా, మా ఎన్టీఆర్ భవన్ కి రా జగన్ రెడ్డి, అర్ధమయ్యేలా చెప్తాం.

### ఆగస్టు 15న 183 అన్న క్యాంటీన్లు

అలాగే ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 183 అన్న క్యాంటీన్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్నామని ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ విద్యార్థికి రూ.15 వేలు తల్లికి వందనం పేరిట ఇచ్చే పథకానికి త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని వెల్లడించారు.

## పార్టీ కార్యాలయంలో వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు



**అమరావతి, సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వందల మంది నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళుతున్న ముఖ్యమంత్రి... ఈ రోజు ఉదయం పార్టీ కార్యాలయానికి వెళ్లారు. వేచి ఉన్న ప్రజలు, కార్యకర్తలను కలిశారు. ముందుగా గేటు వద్ద రాజమండ్రి నుంచి వచ్చిన దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అనంతరం మీడియా రూంలో ప్రజలను, కార్యకర్తలను, వివిధ సమస్యలపై వచ్చిన వారిని కలిశారు. ఆరోగ్య సమస్యలు, భూ వివాదాలు, వ్యక్తి గత సమస్యలపై ప్రజలు సిఎంకు విన్నవించారు. కార్యకర్తలు, నేతలు నామినేటెడ్ పదవుల్లో తమకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబును కోరారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం లో పనిచేసిన బీమా మిత్రలు తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విజయవాడకు చెందిన షేక్ ఆసిన్, మహ్మద్ ఇంతియాజ్ రాజధాని అమరావతి కోసం రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఫర్నిచర్ షాపు నడుపుతున్న వీరు లక్ష విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబుతో సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

**పాపకు రూ.16 కోట్ల ఇంజక్షన్ కోసం సాయం కోరిన బాధితులు**

గుంటూరు కు చెందిన వెచ్చా ప్రీతమ్ దంపతులు తమ పాప హితైషీను తీసుకువచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఏడాది వయసున్న హితైషీ తీవ్రమైన వ్యాధితో బాధపడుతోంది. స్పైనల్ మసక్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న పాపకు చికిత్స కోసం వారు ముఖ్యమంత్రిని కలిశారు. పాపకు ఉన్న జబ్బు నయం కావాలి అంటే %శీశ్రీస్త్రవఅంఝ% అనే ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని ధర రూ.16 కోట్లు కావడంతో తల్లిదండ్రులు సాయం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఫండ్ రైజింగ్ కార్యక్రమం కూడా చేపట్టారు. మరో నెల రోజుల్లో ఈ చికిత్స అందించాల్సి ఉందని తల్లిదండ్రులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై వెంటనే పరిశీలన జరుపుతామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. అనంతరం తన చాంబర్ లో నేతలను చంద్రబాబు కలిశారు. పార్టీ అంశాలపై వారితో చర్చించారు.



## మోసాలు చేసి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి

**అమరావతి, సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి:** మోసాలు చేసి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, 5 ఏళ్ళు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అమ్మఒడి ఎంత మంది ఉన్నా ఇస్తాం అని, భారతీ రెడ్డి గడప గడపకు వెళ్లి చెప్పారు. పోనీ ఒక్కరికే రూ.15 వేలు అయినా ఇచ్చారా అంటే, ఒక ఏడాది పూర్తిగా అమ్మఒడి ఎగ్గొట్టి, 4 ఏళ్ళు ఇచ్చాడు. రూ.15 వేలు ఇస్తా అని, రూ.12 వేలు ఇచ్చారు.. ఇలా మోసాలు చేసారు కాబట్టే జగన్ రెడ్డిని ప్రజలు ఓడించారు. ఈ రోజు మేము తల్లికి వందనం ఎంత మంది పిల్లలకైనా ఇస్తాం అని మేము చెప్తుంటే, తప్పుడు ప్రచారం చేస్తూ, జగన్ రెడ్డి తప్పులు పనులు చేస్తున్నాడు అని ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.

## మూడేళ్లలో బాబుకిచ్చిన మాట నెరవేరుస్తాం

**పెనుగొండలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నిర్మిస్తాం**

**108 అడుగుల ఏకరాతి విగ్రహం**

**'అక్షయపాత్ర' అధ్యక్షుడు మధు పండిట్**



కొలనుకొండ వెంకట వేంకటేశ్వరస్వామి ఆలయంలో అనంత శేష స్థాపన దృశ్యం



అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, మధు పండిట్

**మంగళగిరి, జులై 13 (సూర్య వాస్తవం):** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో 108 అడుగుల ఏక రాతి విగ్రహంతో లక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మిస్తామని అక్షయపాత్ర ఫౌండేషన్ అంతర్జాతీయ అధ్యక్షుడు మధు పండిట్ వెల్లడిం చారు. మంగళగిరిలోని కొలనుకొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అనంత శేష స్థాపన కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మధు పండిట్ పాల్గొన్నారు. తొలుత చంద్రబాబుకు ఇస్కాన్ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు పూజా కార్యక్రమాల్లోనూ, పూర్ణాహుతి కార్యక్రమంలోనూ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామి అని వెల్లడించారు.

ప్రతి రోజూ తాను వెంకటేశ్వరస్వామికి దండం పెట్టు కుని... తెలుగుజాతికి సేవ చేయ దానికి, పేదరికం లేకుండా చేయడానికి నాకు శక్తిసా మర్థ్యాలు ఇవ్వాలని కోరుకుంటానని తెలిపారు. పేదరికంలో ఉన్నవారికి చేయూతనివ్వడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పెనుగొండలో నాడు 108 అడుగుల ఏక రాతి విగ్రహంతో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి ఇస్కాన్ ముందుకు వస్తే... ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని చంద్రబాబు ఆరోపించారు. గత ఐదేళ్లలో మంచి పనులు రద్దు చేయడం తప్ప మరొక పని చేయలేదని విమర్శిం చారు.

కాగా, చంద్రబాబు ప్రస్తావించిన ఏక రాతి విగ్రహంతో ఆలయ నిర్మాణంపై అక్షయపాత్ర ఫౌండేషన్ అంత ర్జాతీయ అధ్యక్షుడు మధు పండిట్ స్పందించారు. "2019లో మీరు మా ఇస్కాన్‌కి ఒక బాధ్యత అప్పగించారు. పెనుగొండలో 108 అడుగుల ఏక రాతి విగ్రహంతో లక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మించమన్నారు.

ఇప్పుడు మీకు మాటిస్తున్నాం... మీరు అప్పగిం చిన బాధ్యతను వచ్చే మూడేళ్లలో పూర్తి చేస్తామని ఇస్కాన్ తరఫున ప్రకటిస్తున్నాం" అని చంద్రబాబును ఉద్దేశించి పేర్కొన్నారు.

## హజ్ యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



**కడప, సూర్య వాస్తవం:** రాబోయే 2025 సంవత్సరంలో హజ్ యత్రికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తామని కడప మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిపుల్లా పేర్కొన్నారు. కడప నగరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన హజ్ యాత్రికులు తాము ఎదుర్కొన్న సమస్యలను సోషల్ మీడియా ద్వారా వైరల్ చేయడంతో తన దృష్టికి వచ్చిందన్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి హజ్ యాత్రకు వెళ్లినవారు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో హజ్ యాత్రకు వెళ్లే వారికి సబ్సిడీ ఇవ్వడం జరిగిందని, హజ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ప్రభుత్వం తరఫున ప్రత్యేకమైన ఒక టీం ను ఏర్పాటు చేసి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారికి కడప నుంచి వెళ్లే విధంగా దాదాపు 29 కోట్ల రూపాయలతో హజ్ భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. హజ్ భవనాన్ని కేవలం టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిందనే కారణంతోనే అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి హజ్ భవనాన్ని నిరుపయోగం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం 2025నుంచి లక్ష రూపాయలు సబ్సిడీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఉండే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితుడికి ఆర్థిక సహాయం



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఆర్ఆర్ సెంటర్1కు చెందిన కళ్యాణదుర్గం వెంకటేష్ లివర్, కిడ్నీ సమస్యతో చాలా రోజులుగా బాధపడు తున్న సమయంలో స్థానికులు తెలిపిన మేరకు, రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మిని స్వగృహం లో సంప్రదించగా, వారి కుటుంబ విషయాలును విచారించి,చికిత్స కొరకు డబ్బులు లేవని తెలుసుకున్న ఆమె వారికి శనివారం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లెం రమణారెడ్డి, లావులూరు చరణ్, సీ రాజగోపాల్, మారాల మల్లికార్జున టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి -సీఐ



**పోరుమామిళ్ల సూర్యవస్తవం :** పోరుమామిళ్లలో మొహరం పండగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ చిరంజీవి సూచించారు. శనివారం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో మొహరం పండుగ నిర్వహణ కమిటీతో ఆయన మాట్లాడారు. హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహరం అని ఈ పండుగ నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు చోటు లేకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని, పండుగ నిర్వహణ కమిటీకి సూచించారు. పండుగ రోజున గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిమోతి పాల్గొన్నారు.

## రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం




**గుత్తి, (సూర్య వాస్తవం)** పట్టణంలో ఫుట్బాల్ మైదానంలో శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్స్ భవనంలో రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు అబుబాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్య దర్శి జేన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు 1వ తేదీన పెన్షన్ అందించాలి. పెండింగులో ఉన్న డి.ఏ.లు అన్ని చెల్లించాలి. మెడికల్ రీయింబర్స్మెంట్ పరిమితిని రెండు లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయల వరకు పెంచాలని అబూబాకర్ తెలిపారు. ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన ఫారం.16. విశ్రాంత ఉద్యోగులకు అందించాము పెన్షనర్ ఒకసారి "ఈ ఫైలింగ్" చేపిస్తే ప్రతి సంవత్సరము "ఈ ఫైలింగ్ "చేపించాలి. అలా ఈ ఫైలింగ్ చేయించక పోతే "పది వేల రూపాయలు అదనము రుసుముతో కట్టాలి. గడువు లోగా రిటన్లు చేయకపోతే జులై 31,తరువాత రిటర్న్ దాఖలు చేసేవారు సెక్షన్ 234 ఫ్.కింద పెనాల్టీ చెల్లించవలసి ఉంటుంది. ఆదాయం రూ.5 లక్షల లోపు ఉన్న వారికి రూ.వెయ్యి రూపాయలు,రు.5 లక్షలు మించి ఆదాయము ఉంటే రూ,5 వేలు అదనపు రుసుమ తో చెల్లించాలి అని అదనపు కార్య దర్శి జేన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ మోహన్,అదనపు కార్య దర్శి జేన్నే కుల్లాయిబాబు ,పెన్షనర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్లు తొలగింపు

**పామిడి రూరల్ సూర్య వాస్తవం:** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో శనివారం కొత్తపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్ల తొలగించే కార్యక్రమం చేపట్టారు అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పామిడి కొత్తపల్లిరోడ్డుకు మూసుకొని పోయిన కంపె చెట్లను తొలగించడం జరుగుతుంది ఎన్నికలు ఇచ్చిన హామీలను దశలవారీగా పట్టణంలో మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసి తీరుతామన్నారు గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు మాదిరి కాకుండా ఇప్పుడున్న ఎమ్మెల్యే గ్రామానికి అభివృద్ధి చేసి తీరాలని ఉద్దేశంతోనే ప్రతి ఒక్క నాయకుడు ప్రజల్లోకి వెళ్లి పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా మాజీ ఎంపీటీసీ జింకలు సంజీవకుమార్ కొత్తపల్లి శంకరరెడ్డి సుంకిరెడ్డి కొత్తపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్‌పై అక్రమ కేసు రాజకీయ విలువలకు తిలోదకమే

**-అవాస్తవం అని తెలినా మూడేళ్లు అనంతరం జగన్ పై కేసా..!**

**-రఘురామకు దెబ్బలు లేవని నివేదిక తేల్చినా.. జగన్ పై కేసా.!!**

**-జగన్‌పై కేసు నిలవదని తెలిసినా కక్ష సాధింపు కోసమే కేసు.**

**-వైసిపీ నేత్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ధ్వజం.**



**ఖాజీపేట సూర్య వాస్తవం:** తెదేపా శాసన సభ్యులు కనుమూరి రఘు రామ కృష్ణం రాజు పై పోలీస్ ల దాడి వాస్తవం కాదని వైద్య పరీక్షల నివేదిక నిగ్గు తేల్చినా, సుప్రీం కోర్ట్ తోసిపుచ్చినా కేసు ను మళ్ళీ మూడేళ్లు అనంతరం ఆ కేసులో ఎలాంటి సంబంధం లేని వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి పై ఎటువంటి ఆధారాలు, సాక్ష్యాలు లేని అక్రమ కేసు పెట్టడం ఉన్నత రాజకీయ విలువలకు తిలోదకాలివ్వడమేనని, విష సంస్కృతికి బీజాలు వేయడమేనని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయి లో ధ్వజ మెత్తారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని వారి స్వగృహంలో శనివారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ..రఘు రామ కృష్ణం రాజు పోలీస్ లచే దెబ్బలు తగలలేదని వైద్య బృందం క్షుణ్ణం గా పరీక్షించి నివేదిక ఇచ్చినా, సుప్రీం కోర్ట్ తోసి పుచ్చినా ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా పోలీస్ లు కేసు పెట్టడం ఏమిటని ఆయన నిలదీశారు. జగన్ పై పెట్టిన కేసు ఏమి కాదని, సాక్ష్యాలు లేని కేసు కోర్ట్ లో నిలవదని తెలిసినా కక్ష సాధింపు లో భాగంగానే అక్రమ కేసు నమోదు చేసారని దీని వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆయన తేల్చి చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని విస్మయ పరుస్తోందని ఆయన ఆవేదన వ్యక్త పరిచారు. జగన్ తో పాటు మరి కొందరు పోలీస్ అధికారులు, ఉన్నత అధికారులపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం ఏమిటని, ఇది పోలీస్ లు చట్టాన్ని ఉల్లంగించడమే నని ఆయన తీవ్ర స్థాయి లో విరుచుక పడ్డారు. రఘు రామ కృష్ణంరాజు ను గుంటూరు కోర్ట్ లో హాజరు పరిచినప్పుడు ఆయన మాటలకు, ప్రస్తుతం ఫిర్యాదు లో పేర్కొన్న అంశాలకు పొంతన లేదని అలాంటప్పుడు పోలీస్‌లు కేసు ఎలా నమోదు చేస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్ రాజకీయాల్లో ఇలాంటి అక్రమ కేసు లతో వారికే ఇబ్బంది కరంగా మారుతుందని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపీ మండల నేతలు తప్పెట రామ కృష్ణా రెడ్డి,మల్లె ఓబయ్య యాదవ్, రెడ్యం నాగేశ్వర్ రెడ్డి,ఇండ్ల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా సేవా సంస్థ ధ్యేయం

**-నూతన అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసులు, నందకిషోర్ గౌడ్**



**రాజంపేట సూర్య వాస్తవం :** ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా సేవా సంస్థ ముఖ్య ధ్యేయమని జాతీయ నియంత్రణ కమిటీ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి, కడప నగర అధ్యక్ష కార్యదర్శులు సుబ్బయ్య, సుబ్బరాయుడు, రాజంపేట మాజీ అధ్యక్షులు అబ్దుల్లా అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జౌళి బజారులో ఉన్నటువంటి సరస్వతి విద్యా మందిరంలో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు సంపాదనే ప్రధానం కాదని, నేటి సమాజంలో యువతకు నైతిక విలువలపై, పర్యావరణం పరిరక్షణ పై మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు దాతల సహకారం కూడా వెలకట్టలేనిది అన్నారు. రాజంపేట పట్టణంలో మాజీ అధ్యక్షులు లయన్స్ అబ్దుల్లా ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పాత కమిటీ సభ్యులకు ఘనంగా సత్కరించి మెమెంటో అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు మునుపు మానవతా సేవా సంస్థ అభివృద్ధికి తమ వంతు సహాయంగా యలమంచి శ్రీనివాసులు నాయుడు మరియు వారి కుమారుడు చైతన్య జన్మదినం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కు నూతన కమిటి కార్యదర్శి నంద కిషోర్ కు 50 వేలు రూపాయలు సంస్థకు విరాళం అందించారు. వారిని సంస్థ సబ్యులు శాలవాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్ నాయుడు, కార్యదర్శిగా వై. నందకిషోర్ గౌడ్,కోశాధికారిగా రామచంద్ర నాయుడు, సంయుక్త కార్యదర్శిగా కృష్ణమూర్తి,ఈసీ అవేర్నెస్ గా వెంకటేశ్వర్ రెడ్డి, ఈసీ హెల్త్ సభ్యులుగా నాగరాజు, ఈసీ ఎడ్యుకేషన్ అవేర్నెస్ పి సి యన్ మూర్తి,ఈసీ ఎమర్జెన్సీ సుబ్బరామిరెడ్డి, వీరితోపాటు మరో 9 మందిని అడ్వైజరీ బోర్డు మెంబర్లుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానవతా సేవా సంస్థ అభివృద్ధికి అహర్నిశల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు, హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజర్ పలుకూరి వెంకటరమణ, యూపీ రాయుడు,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** అవినీతి కి పాల్పడుతు మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పై అధికారులు, క్రింది స్థాయి ఉద్యోగులను అడ్డం పెట్టుకొని డబ్బులు వసూలు చేస్తూ అవినీతి పాల్పడుతున్నారని తెలిపారు. కార్మికులకు రావలసినటువంటి పిఎఫ్ చేపిస్తానని చెప్పి ప్రశాంత్ డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని, అలాగే పిఎఫ్ లో పేర్లు తప్పులు ఉన్న ఆ తప్పులు సవరించి కమిషనర్ తో ఫైల్ తయారు చేయించి, తాను పిఎఫ్ ఆఫీస్ దగ్గర వెళ్లి చేపించుకోని వస్తానని దానికి కూడా ఎక్స్ట్రా డబ్బులు ఇవ్వమని కార్మికులను వేధిస్తున్నాడని విమర్శించారు. ఈ మధ్యకాలంలో డ్రైవర్లకు 24 వేల వేతనాలు సిఐటియు పోరాట ఫలితంగా పెరిగితే వాటి జీతాలు చేసే దానికి కొరకు 2000 రూపాయలు డ్రైవర్ల దగ్గర వసూలు చేయడం, ఆ పేదవారి దగ్గర వసూలు చేయడం దుర్మార్గం కాదా కమిషనర్ ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ విషయాలన్నీ తమకు సంబంధించిన యూనియన్ నాయకులు కమిషనర్ కు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. పైగా అవినీతి అధికారులను దగ్గరికి తీస్తున్నారు అంటే కమిషనర్ ఆలోచన కిందిస్థాయి ఉద్యోగులతో అక్రమ వసుల్లకు తెర లేపారని అర్థమవుతుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి అవినీతి జరగకుండా అధికారులకు సూచనలు చేస్తున్నారని తెలిపారు. అలాగే కార్మికులు చాలామంది ఉన్నారు కదా ఎందుకు శానిటేషన్ పనులు సరిగా జరగడం లేదని, ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించగా అధికారులు కొంతమంది కార్మికులు డిప్యూటీషన్ మీద మేస్త్రీలుగా ఎల్ఆర్పిలుగా మరియు మున్సిపల్ స్టాఫ్ లో విధులు నిర్వహిస్తున్నారని చెప్పడం జరిగిందని, అందుకుగాను ఎమ్మెల్యే వారిని యధావిధిగా ఏ సెక్షన్ లో పేర్లు ఉంటే ఆ సెక్షన్ లోనే పనులు చేయాలని వర్షాకాలం వస్తుంది విషా జ్వరాలు వస్తాయని, వాటిని నిలువరించేదానికి అందరిని వెంటనే విధులకు పంపించాలని కమిషనర్ కి తెలపాలని, కానీ కమిషనర్ కిందిస్థాయి అధికారులకు వారిని విధులకు పంపించమని చెప్పితే సానిటరీ ఇన్స్పెక్టర్లు వాళ్లను విధులకు పంపించకుండా వారి చుట్టూ తిప్పుకుంటూ విధులకు పంపించడం లేదని, మరియు కార్మికులకు పని భారం పడుతుంది అని కమిషనర్ను అడిగినందుకు కార్మిక నాయకుల పై దాడి చేస్తున్నారు మీరు ఎన్ని దాడులు చేసినా అవినీతిని అంతం చేసే వరకు సిఐటియుగా నిద్రపోమని అవినీతిపరులను హెచ్చరించారు. కార్మిక నాయకులపై దాడి చేసిన వారిని సస్పెండ్ చేసి అరెస్ట్ చేసే వరకు సోమవారం నుంచి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని సిఐటియుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబయ్య, శీను, శివ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## టీటీడీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

**-తిరుమలను వైసీపీ అడ్డాగా మార్చారు**

**-పోతుగుంట రమేష్ నాయుడు**

**రాజంపేట సూర్య వాస్తవం :** వైసీపీ గత ఐదు సంవత్సరాల పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అన్ని అవకతవకలు, అవినీతిపైన సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఒక వ్యాపార సంస్థగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి అక్కడ పనిచేస్తున్న ధర్మారెడ్డి చిత్తూరు జిల్లాలోని మంత్రులకే ఒక అడ్డాగా ఏర్పరచుకొని వాళ్ళ అవినీతికి అంతులేకుండా పరాకాష్టకు చేరిందని వారన్నారు. వైయస్సార్సీపీ నాయకులకు కేటాయించిన విఐపి బ్రేక్ దర్శనాల ప్రోటోకాల్ దర్శనాలు శ్రీవారి అన్న ప్రసాదాలు, లడ్డూ తయారీ ముడి సరుకుల కొనుగోలు ఎస్టేట్ విభాగం ద్వారా అతిథి గృహాల నిర్మాణం దుకాణాల లైసెన్సులు రెన్యువల్సు బ్యాంకు లావాదేవీలు డిపాజిట్లు ఆభరణాల భద్రత శ్రీవారి ట్రస్ట్ ద్వారా సమకూరిన నిధుల వినియోగం వాటి గురించి అర్జిత సేవా టికెట్ల పైన వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అలాగే తిరుమల పవిత్రతను కాపాడాలని వారు కోరారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతిపరుడైన ఈవో ధర్మారెడ్డిని పక్కనపెట్టి శ్యామల రావుని నియమించి ఒక కొత్త వాతావరణం తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తిగా ఆధ్యాత్మిక చింతనలో ఉండేటట్లు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేటట్టు ప్రసాదాల్లో నాణ్యత పెంచే టట్టు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ హరి ప్రసాద్, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



## చీని, మామిడి చెట్ల పెంపకం ఉచిత శిక్షణపై అవగాహన సదస్సు

**గుత్తి(సూర్య వాస్తవం)** పట్టణం ఆగ్రోఫారెస్ట్రీ 2024-25 సంవత్సర ప్రాజెక్టులో భాగంగా రెన్యూ, సే ట్రీస్ కోషేర్, హాండ్స్ సంస్థలతో కలిసి తాడపత్రి రోడ్ స్పందన ఫంక్షన్ హాల్ లో శనివారం రైతులకు కార్బన్ విషయాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో 5 మండలాల నుంచి 300 మంది రైతులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా పండ్ల చెట్లు నాటించేందుకు ప్రోత్సహించడం, రైతుల భాగస్వామ్యం పెంచడం, ఇతర సహకారాలు కోరారు. ఈ సదస్సులో రెన్యూ సంస్థ ప్రతినిధులు కార్తీక, పవన్ భగవతి, ఇందుస్రి, హర్షిత చావ్లా, సే ట్రేస్ నుండి మహీధర్ రెడ్డి, అనురాగ్, మనోహర్, హెూమేంద్ర, పీరావవలి , హాండ్స్ సంస్థ డైరెక్టర్ నారాయణ స్వామి హాండ్స్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా . రైతులకు మామిడి, చెని మొక్కలతో పాటు అడవి చెట్లను ఉచితంగా శిక్షణ అందించనున్నారు.

## వడ్లు విత్తనసిద్ధి చేయాలి

**- వరి పంట మంచి దిగుబడి వస్తుంది**

**- కె.వి.కె శాస్త్రవేత్త వి. శిల్పకళ**




**దువ్వూరు, సూర్య వాస్తవం :** రైతులు నారుమడి వేసే సమయంలో వడ్లను విత్తన శుద్ధి చేయాలని అప్పుడే వరి పంట మంచి దిగుబడి వస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం కడప శాస్త్రవేత్త వి శిల్పకళ పేర్కొన్నారు. మండల పరిధిలోని సంగటి తిమ్మాయపల్లి గ్రామంలో వరిలో విత్తనశుద్ధి రిలయన్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉటుకురు కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వి.శిల్పకళా మాట్లాడుతూ వరి రైతులు వరి సాగులో మొదటగా విత్తన శుద్ధి చేయడం వలన ఉల్లికోడు తో పాటుగా వివిధ రకాల తెగులను నివారించవచ్చు అని తెలియజేశారు. దీని నివారణకు కార్బొండిజం వడలని తెలిపారు. అలాగే రైతులు పంట వేసే ముందర భూసార పరీక్షలు నిర్వహించాలని అందులో లోపాలు ఉంటే శాస్త్రవేత్తలు తెలియజేస్తారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కౌలు కార్డుల కు దరఖాస్తు చేసుకోండి

**- వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి**



**దువ్వూరు, సూర్య వాస్తవం:** 2024-25 సంవత్సరానికి సంబంధించి కౌలు కార్డులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్ నాద రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వారి పొలానికి సంబంధించి విత్తనములు, ఎరువులు పంటల బీమా, పంట నష్టం కొరకు కౌలు కార్డు అవసరమని, కావున కౌలు రైతులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. భూ యజమాని ఆధార్ కార్డు భూమి పాస్ పుస్తకం కౌలు రైతు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ తో పాటు పది రూపాయల రెవిన్యూ స్టాంపు పైన 11 నెలలకు భూ యజమానితో ఒప్పంద అగ్రిమెంటు వెంట తెచ్చుకోవాలన్నారు. గ్రామ సచివాలయం వీఆర్వో ద్వారా కౌలు కార్డు పొందాలని రైతులకు సూచించారు. పాత కార్డులు రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. గ్రామ రైతు సేవ కేంద్రంలో ఉండే గ్రామ వ్యవసాయ సహాయకులకు ఒక కాపీ అందజేయాలని సూచించారు. ఇంకా వివరములకు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించవలసిన ఏవో అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

## బుడగ జంగాలకు తగినంత గుర్తింపు కల్పించాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** బుడగ జంగాలకు కుల ధృవీకరణ, సంక్షేమ పథకాలు, తగినంత గుర్తింపు కల్పించాలని బేడ బుడగజంగం హక్కుల పోరాటసమితి కడప జిల్లా అధ్యక్షుడు యమ్.పెద్దజమ్మయ్య కోరారు. శనివారం ఆయన ఈ విషయమై ప్రొద్దుటూరుకు విచ్చేసిన అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ నాయుడుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది జనాభా కలిగి బుర్రకథలు చెప్పుకుని జీవనం సాగిస్తూ కాలక్రమేణా తమ కళ (బుర్రకథ) కు ఆదరణ తగ్గిపోవడంతో చిరు వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట చేత పట్టుకుని పలుప్రాంతాలకు వెళుతూ సంచార జాతులుగా బ్రతుకులీడుస్తున్న తమకు కుల ధృవీకరణ, సంక్షేమ పథకాలు, తగినంత గుర్తింపు కావాలని, జెసి.శర్మ నివేదిక ఆమోదం తెలిపేలా బుడగ జంగాలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. తక్షణమే స్పందించిన ఆయన రానున్న పార్లమెంటు సమావేశాల్లో మీయొక్క వాణి వినిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగజంగం హక్కుల పోరాటసమితి కడప జిల్లా కోశాధికారి అగస్య వెంకటేష్, యమ్.బాలచెన్నయ్య, యమ్. మల్లికార్జున, సిజె సమర, తెలుగు దేశం పార్టీ నాయకులు మాడెం సుధాకరరెడ్డి, ఋషిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిగుల భూములను పేదలకు పంచాలి

**రైల్వేకోడూరు (సూర్య వాస్తవం)** రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న మిగులు భూములను పంచాలని బి కే యంయు నాయకులు శంకరయ్య అధ్యక్షులు పండుగోల మణి ,తోపు కృష్ణ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి చిట్వేల్ రోడ్డు వెడల్పు, ఆర్టీసీ బస్టాండ్ రోడ్లు వెడల్పు చేయాలని డ్రైనేజీ కాలవలను తదితర వాటిని అభివృద్ధి చేయాలని, వాగేటి కోన, గొట్టి మానుకోన సాగిరేవు కోన, బండరేవు కోన తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం . అదేవిధంగా నియోజకవర్గంలో బడా నాయకులు దోచుకున్న భూములను తక్షణమే రెవెన్యూ అధికారులు చొరవ చూపి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై దశలవారీగా ఆందోళన చేపడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ బి.కె నాయకులు ప్రసాద్ నాలుగు మండలాల కార్మిక సంఘం, కార్యదర్శులు అధ్యక్షులు ప్రసాద్, అజనాభి శివకృష్ణ, జయరామయ్య చంద్రమ్మ నిర్మల చాముండేశ్వరి తదితరుల పాల్గొన్నారు.



## డయేరియా వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా వైద్యశాఖ అధికారి కొండయ్య**



**రైల్వే కోడూరు/చిట్వేల్ (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు నియోజక వర్గంలో ఐదు సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలు డయేరియా వ్యాధితో చనిపోకుండా వైద్యులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండయ్య నియోజకవర్గంలోని పిల్లల తల్లి దండ్రులుకు సూచించారు.శనివారం ఆయన అందరి పిల్లలును దృష్టిలో పెట్టుకొని చిట్వేలి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో డాక్టర్ అబ్దుల్ వకీల్ అన్సారీ, డాక్టర్లు ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉద్యోగులను ఫుల్ టైం ఎంప్లాయీస్‌గా నియమించాలి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉద్యోగు లను ఫుల్ టైం ఎంప్లాయీస్ గా నియమించాలని సమగ్ర శిక్షణ ద్వారా విధులు నిర్వహిస్తున్న ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉద్యోగులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని కోరారు. శనివారం.స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యేని కలసి సన్మానించారు. అనంతరం వారిని పార్ట్ టైం నుండి పూర్తిస్థాయిలో నియమించుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## కారు సుందరేష్ అనే వ్యక్తి ఆత్మహత్య



**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల పరిధిలోని మనేరామ్ పల్లె గ్రామంలో శనివారం కారు సుందరేష్ (51) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని మనేరామ్ పల్లె గ్రామంలో కారు సుందరేష్ తండ్రి భూషణం అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు సుందరేష్ తమ్ముడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన అన్న వదినలకు గొడవలు ఉన్నట్లు తెలిపారు. తన అన్న ఆత్మహత్య చేసుకునే వ్యక్తి కాదని శ్రీకాంత్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సుందరేష్ దంపతులకు సంతానం లేదు. ఒక అబ్బాయిని దత్తత తీసుకుని పెంచుకుంటున్నట్టు తెలిపారు. సుందరేష్ మృతదేహాన్ని ప్రభుత్వ హాస్పిటల్ కు పోస్టుమార్టం తీసుకెళ్లినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రాయచోటి ట్రాఫిక్ ఇంచార్జ్ సీఐగా శంకర్ మల్లయ్య



**రాయచోటి సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ పరిధిలో ఇన్చార్జి ట్రాఫిక్ సిఐ గా శంకరర్ మల్లయ్య బాధ్యతలు చేపట్టారు. రాయచోటి పరిధిలో ట్రాఫిక్ సమస్య తలేత్తకుండా చూస్తానని వాహనదారులకు ఆటంకాలు కల్పించకుండా ట్రాఫిక్ నియంత్రణ కట్టుదిట్టంగా చేస్తానని తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు పోలీసుల ఆంక్షలు పట్టవా?

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు పట్టణంలో ఆటో డ్రైవర్ల ఆగడాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వందలాది ఆటోలు ఉన్న ఒకరికి కూడా లైసెన్స్ లు లేకుండా ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్నారని వారి ఆగడాలను అదుపు చేయాలని పోలీసులకు పట్టణ ప్రజలు కోరుతున్నారు. పూర్తిస్థాయిలో డ్రైవర్లు కొంతమంది మద్యం మత్తులోనే వాహనాలు నడిపి పలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లు పూర్తిస్థాయిలో పోలీస్ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలను విచ్చలవిడిగా నడుపుతున్నారని దీనిపై స్థానిక పోలీసులు నిఘా ఉంచి వారి ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లు తమకు అనుకూలమైన కొంతమందికి ఆటోలు ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో పలు రకాల అసాంఘిక కార్యక్రమాలకు కూడా చేయూతనిస్తున్నారని పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా పోలీసుల ఆంక్షలు ఎక్కడ ఆటో డ్రైవర్లు పాటించకుండా విచ్చలవిడిగా ఆటోలను నడుపుతున్నారని వీరందరినీ కౌన్సిలింగ్ ఇచ్చి లైసెన్స్ లను మంజూరు చేయించి లైసెన్స్ లో ఉన్నవారే ఆటోలను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్

**రాజంపేట సూర్య వాస్తవం :** శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ కలిశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకోసం కృషిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటామని, వారికి తగిన గుర్తింపు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని తెలియజేశారు.



# బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతకు కేబినెట్ సమావేశంలో చర్యలు తీసుకోవాలి

**-2002 నోటిఫికేషన్ ముగింపుకు చర్యలు తీసుకోవాలి**

**-ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ఈ 16 న జరిగే ఏపి కేబినెట్ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖలోని మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆదేశించాలని,బోగస్ సర్టిఫికేట్ దారులు బరితెగించి తప్పుడు సమాచారంతో రాష్ట్ర ఉన్నతాధికారులను జైలుకు పంపే ప్రయత్నాన్ని నిలువరించాలని,2002 డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ కు ముగింపు పలకడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.బోగస్ సర్టిఫికేట్లు సత్వరం ఏరివేయలని, అదే సమయంలో జెన్యూన్ సర్టిఫికేట్ దారులను రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖలోని కొందరు అక్రమ ధనార్జన లక్ష్యంగా పనిచేస్తున్న అవినీతి అధికారుల బారినుండి నిజాయితీయైన అధికారులను కాపాడాలని ఆయన కోరారు. బోగస్ సర్టిఫికేట్ దారులకు డియస్సిలో అక్రమ మార్కులు మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు పొందుతున్న ప్రక్రియ పట్ల ఉన్నతిధికారుల ఉదాసీనంగా వ్యవహరించడం వల్లనే ఈనాటి ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇదే 2002 రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా వివిధ క్యాడర్లులను భర్తీ చేసినప్పటికీ వాటిన్నిటికి ఒకే సారి ముగింపు పలికారని, అయితే నేటికీ 22 సంవత్సరాల కాలం గడిచిన,ఆదే నోటిఫికేషన్ ను హెల్త్ అసిస్టెంట్ క్యాడర్ ను మాత్రం బోగస్ సర్టిఫికేట్లు మాఫియా సూచనలతో ప్రతి దశలో న్యాయస్థానాలకు తప్పుడు సమాచారంతో తప్పుదారి పట్టించి బారి యెత్తున వ్యాపారం కొనసాగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు నిజాలను నిర్భయంగా హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి కోర్టుకు పిటనర్ల రూపంలో ఉన్న బోగస్ సర్టిఫికేట్ ఏరివేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.గత మూడు దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్న అర్హులైన ప్రభుత్వ శిక్షణ సంస్థల హెల్త్ అసిస్టెంట్లు త్వరితగతిన రెగ్యులర్ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే ప్రైవేట్ శిక్షణ సంస్థల సర్టిఫికేట్లు బోగస్ ని తేల్చి చెప్పిన విజిలెన్స్ రిపోర్ట్ పరిగణలోనికి తీసుకోని వెంటనే ముమ్మరంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం అందించే నాణ్యమైన బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

**-ఆలయ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నవాజ్ భాష**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రభుత్వం అందించే తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష అన్నారు. నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో శనివారం ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని చేసేదే చెప్తుందని ప్రజల నమ్మకంతో ఉన్నందున తమ పార్టీకి అత్యధిక సీట్లను ఇచ్చి గెలిపించారన్నారు కావున ఎందుకోసం మేము ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి లబ్ధిదారునికి చేరాలా చూస్తామన్నారు అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు త్వరలోనే అయ్యప్ప స్వామి ఆలయ నూతన కమిటీ కూడా ఏర్పాటు చేస్తామన్నారు ఆయనతోపాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మామిడి తోటలో రహస్యంగా పెంచుతున్న గంజాయి మొక్కలు పట్టివేత

**- ఒకరి అరెస్టు... 7.25 కిలోల బరువు ఉన్న నాలుగు మొక్కలు స్వాధీనం**

**-జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మీడియాకు వివరాలు వెల్లడించిన సెబ్ అదనపు ఎస్పీ**





**రాయదుర్గం (సూర్య వాస్తవం):** రాయదుర్గం మండలం టి.వీరాపురం గ్రామ పరిధిలో సందీప్ కుమార్ కు చెందిన 9 ఎకరాల పొలంలో మామిడి చెట్లు సాగు చేశారు. మామిడి తోటకు గత 9 నెలల నుండీ వీరాపురంకు చెందిన చిలకర్రి వన్నూరుస్వామి కాపలాదారుడుగా ఉన్నాడు. మామిడి తోటలో బంతి పూల మొక్కలు, కనకంబరాల మొక్కలతో పాటు అంతర్ పంటగా 4 గంజాయి మొక్కలను రహస్యంగా సాగు చేశాడు. సెబ్ విభాగం డి.టి.ఎఫ్ సి.ఐ వెంకటలక్ష్మికు పక్కాగా ఈ సమాచారం అందింది. జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో ఎ.ఇ.ఎస్ మంగు శ్రీరాం, రాయదుర్గం సెబ్ సి.ఐ మురళీమోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది నిన్న సాయంత్రం సదరు తోటలో దాడులు నిర్వహించారు. రహస్యంగా అంతర్ పంట కింద సాగు చేసిన 4 గంజాయి మొక్కలను గుర్తించి సీజ్ చేశారు. వీటి బరువు 7.25 కిలోల బరువు ఉంటుంది. కేసు నమోదు చేసి చిలకర్రి వన్నూరుస్వామిని అరెస్టు చేశారు.




# వికలాంగుల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తా

**- వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నెం చిన్న సుబ్బయ్య**




**రాజంపేట సూర్య వాస్తవం :** భవిష్యత్తులో వికలాంగుల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తానని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నెం చిన్న సుబ్బయ్య తెలియజేశారు. శనివారం రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్యకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చిన్న సుబ్బయ్య మాట్లాడుతూ వికలాంగులకు తన వంతు సహాయ సహకారాలు సదా ఉంటాయని, వారి కోసం నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈనెల 17వ తేదీన ప్రొద్దుటూరులోని మందికి మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న సందర్భంగా విహెచ్పిఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాజంపేట ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ తమ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ పెన్షన్ పెంపుకు తమ వంతు సహాయ సహకారాలు అందించిన చిన్న సుబ్బయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం పుల్లంపేట అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి, కోశాధికారి ఫజరూర్, వెంకట ప్రసాద్, శ్రీను, రెహమాన్, షమీ, నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







ముంబైలో ముకేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ వివాహ వేడుకకు హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి శుభ్ ఆశీర్వాద్ వేడుకకు హాజరై అనంత్ అంబానీ-రాధిక దంపతులను ఆశీర్వదించిన చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి. సీఎం చంద్రబాబు తోపాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## జమాయతే అహలే హదీస్ అబ్దుల్ బాసిత్ రియాజి కన్నుమూత



**రాయదుర్గం (సూర్య వాస్తవం):** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణానికి చెందిన అబ్దుల్ బాసిత్ రియాజి (83) శుక్రవారం మధ్యాహ్నం హైబీపీ కారణంగా తుది శ్వాస విడిచారు. ఈయన గతంలో జమాయతే అహలే హదీస్ ఆంధ్రప్రదేశ్ శాఖకు ప్రెసిడెంట్, స్థానిక జామియా మహమ్మదీయ అరబిక్ కాలేజీ ప్రిన్సిపల్, జామియా మహమ్మదీయ మస్జిద్ ప్రెసిడెంట్గా సేవలందించారు. ముస్లిం సమాజం ఒక పెద్ద ధార్మిక పండితుణ్ణి కోల్పోయమని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.మౌలానా అబ్దుల్ బాసిత్ రియాజి గారి అంత్యక్రియలు శనివారం స్థానిక బళ్లారి రోడ్డులోని ఖబరస్థాన్లో నిర్వహించబడ్డాయి. ఈ విషాదకర వార్త విన్న అనంతరం దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఆయన స్నేహితులు, విద్యార్థులు, బంధుమిత్రులు రాయదుర్గం చేరుకున్నారు. ఈయన అంత్యక్రియలకు వేలాదిగా ముస్లిం ప్రజలు హాజరయ్యారు. పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహిస్తూ, ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.అందరూ మౌలానా అబ్దుల్ బాసిత్ జామి రియాజి గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మత పెద్దలు మరియు బంధువులు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్ణారావు బదిలీ



**రాయచోటి సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు బదిలీ అయి నూతన ఎస్పీగా విద్యా సాగర్ నాయుడు రానున్నట్లు సమాచారం. ఈయన గతంలో విశాఖ డిసిపీ, గ్రే హౌండ్స్ కమాండర్ గా బాధ్యతలు చేపట్టారు త్వరలోనే అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది

## కడప నూతన ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప నూతన ఎస్పీ హర్షవర్ధన్ రాజును నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కడప జిల్లా ఎస్పీగా పనిచేసిన సిద్ధార్ కౌశల్ ను బదిలీ చేసింది. ఈ మేరకు కడప జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్ రాజు బాధ్యతలు చేపట్టానున్నారు. ఈయన గతంలో అన్నమయ్య జిల్లా ఎస్పీగా పనిచేస్తూ ప్రస్తుతం తిరుపతి ఎస్పీగా పని చేస్తున్నారు.

## గూగూడు కుళ్లాయిస్వామి స్వామిని దర్శించుకున్న భోగే భార్గవ్ రెడ్డి



**అనంతపురం (సూర్య వాస్తవం):** గూగూడు గ్రామంలో వెలసిన కుళ్లాయిస్వామినీ దర్శనం చేసుకున్నరు పారిశ్రామికవేత్త భోగే భార్గవ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని భోగె భార్గవ్ రెడ్డి ఆకాంక్షించారు.

## కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి

**- అనకాపల్లి ఎంపి రమేష్ నాయుడు**



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని అనకాపల్లి ఎంపి రమేష్ నాయుడు తెలిపారు. శనివారం పట్టణంలోని కోనేట కాల్వ వీధిలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి స్టీల్ ప్లాంటును ఐదేళ్లయిన పూర్తి చేయలేకపోయాడని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో కచ్చితంగా స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు చేయిస్తామని వివరించారు. బిజెపి, జనసేన, టిడిపి కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎక్కడా కక్ష్య సాధింపు చర్యలు, అవినీతికి తావుండదని, కేవలం ప్రజా పాలన సాగిస్తామని తెలిపారు. వైసీపీ హయాంలో ప్రొద్దుటూరులో అవినీతి, అక్రమాలు, భూదందాలు, గుట్కా, మట్కా, విచ్చలవిడిగా జరిగాయని, వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయివ వారు ధైర్యంగా ముందుకు వస్తే, వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను హత్య ఎవరు చేశారనే విషయం అందరికీ తెలుసని, హత్య కేసు విషయంలో సరైన నిందితుల పేర్లు బయటికి రాకుండా సహకరించిన పోలీస్ అధికారులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రొద్దుటూరు ను అభివృద్ధి వైపు నడిపిస్తామని తెలిపారు. అక్రమ లే ఔట్ లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా కె.వి మురళి కృష్ణ నియామకం



## యువతకు శిక్షణ ఇచ్చిన తవణంపల్లి ఎస్సై




**తవణంపల్లి సూర్య వాస్తవం:** తవణంపల్లి మండల పరిధిలోని యువతను శనివారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి గతంలో జరిగిన రౌడీయిజం సస్పెక్ట్ లు ఖైదీలు ఇతర బ్యాడ్ క్యారెక్టర్ లు కలిగినటువంటి వారు చీటర్ పర్సన్సును ప్రతి ఒక్కరిని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఇకపై సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆధిపత్యం చలాయించడం గానీ దౌర్జన్యాలు చేయడం వంటి పనులు కానీ పాల్పడితే ఉపేక్షించేది లేదని దీనిపై తగు చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ జిల్లా బహిష్కరణలు ఉంటాయని మంచి ప్రవర్తన కలిగి ఉండి సమాజంలో మంచి పౌరులుగా కొనసాగాలని పబ్లిక్ రిలేషన్స్ లో భాగంగా పోలీసులకు సహకరించాలని సమాచార సహాయకులుగా కానీ పోలీసులకు వారధి లాగా ఉండాలని పోలీస్ స్టేషన్ కు పిలిపించిన ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది. సమాజంలో వారి వారి గ్రామాల్లో జరిగే ఏ విషయం పైన పోలీసులకు అప్పటికప్పుడు చేరవేస్తామని, పోలీసులు చెప్పినట్లుగా ఇకపై ప్రతి ఒక్కరు నడుచుకుంటామని ఎటువంటి గొడవలు గాని వివాదాలు కానీ చేయమని వారు కూడా హామీ ఇవ్వడం జరిగిందని తవణంపల్లి ఎస్సై అనిల్ కుమార్ తెలియజేశారు.

## వినతులపై జవాబుదారీతనంతో వెంటనే స్పందించాలి : జె.సి



**చిత్తూరు సూర్య వాస్తవం:** ప్రజల నుండి అందే వినతుల పై జవాబుదారీతనంతో వెంటనే స్పందించాలని జేసీ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చిత్తూరులోని జేసి చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులపై విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. వినతులపై కాలయాపన చేయవద్దని సూచించారు.

## కలెక్టర్‌ను సన్మానించిన జయచంద్రా రెడ్డి



**తంబళ్లపల్లె సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని టీడీపీ తంబళ్లపల్లె ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డి శుక్రవారం కలిశారు. కూటమి నాయకులతో కలసి రాయచోటి కలెక్టర్ ఆఫీస్లో ఆయనను సన్మానించారు. అనంతరం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని సమస్యలు తెలియజేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి గిరిధర్ రెడ్డి, సీడ్ మల్లికార్జున నాయుడు, సూరి, ప్రసాద్ రెడ్డి, సురేంద్ర పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



**తిరుపతి సూర్య వాస్తవం:** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్ తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని శుక్రవారం రాత్రి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఏఈవో రమేష్, ఇన్స్పెక్టర్ ప్రసాద్, వీఐ బ్రహ్మానంద రాజు, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 16న శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల సూర్య వాస్తవం:** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో జూలై 16న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా జూలై 15వ తేదీ సిఫారసు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**రొంపిచర్ల సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్ల మండలం చెల్లంపల్లికి చెందిన రమాదేవి (36) కుటుంబ సభ్యులతో తిరుపతి నుంచి ద్విచక్ర వాహనంలో రొంపిచర్లకు బయలుదేరింది. మార్గమధ్యంలోని భాకరాపేట కనుమలో వాహనం మరమ్మతులకు గురైంది. నడుచుకుని వస్తున్న మహిళను టిప్పర్ ఢీకొనడంతో బాధితురాలిని బాకరాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు.

## టీడీపీ కార్యకర్త మృతి

**బైరెడ్డిపల్లి సూర్య వాస్తవం:** బైరెడ్డిపల్లె పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త జయచంద్ర నాయుడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు కిషోర్ గౌడు జయచంద్ర నాయుడుకు నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. టీడీపీ తరపున అన్నివిధాలుగా అండగా నిలబడి ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, భువన చంద్ర గౌడు, రాజేంద్ర, నాయకులు పాల్గొన్నారు.



# శాసనసభ్యులు అనే పదానికే కొత్త నిర్వచనం చెప్పిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**చిత్తూరు సూర్య వాస్తవం:** గురజాల జగన్మోహన్ ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ సమాజ సేవకుడు ప్రజాసేవకు ప్రతిరూపం మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనం ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం కలిగిన నాయకుడు ప్రజల కష్టసుఖాలను తెలిసిన ప్రజానాయకుడు ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రజాదరణ పొందిన యువనేత మన గురజాల జగన్మోహన్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. చిన్న తనం నుంచి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం సమాజ సేవలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజాసేవకుడు జిజెయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విద్యావేత్త ఆరోగ్య ప్రదాత ప్రముఖ పారిశ్రామికవేత్త చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ . ప్రజాసేవకు పదవులు అధికారం రాజకీయ పార్టీలు అవసరం లేదని సేవ చేయాలనే ఆలోచన చిత్తశుద్ధి ఉంటే చాలని నిరంతరం ప్రజల కోసం ప్రగతి కోసం కృషి చేసిన చేస్తున్న ఏకైక నాయకుడు గురజాల జగన్మోహన్ ఎందరికో ఆదర్శంగా నిలిచారు. శాసనసభ్యులు అంటే ప్రజల కష్టసుఖాలను తెలిసిన ప్రజానాయకుడు అని నిరూపించారు. ఎమ్మెల్యే పదవికే కొత్త నిర్వచనం చెప్పిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు రాజకీయ నాయకులు ప్రముఖులు పెద్దలు అభినందనలు ప్రశంసలు కురిపించారు. ఒక సామాన్య కార్యకర్తగా నిరంతరం ప్రజల మధ్య ప్రజల కోసం పనిచేసే నాయకుడు గురజాల జగన్మోహన్ కు చిత్తూరు నియోజకవర్గం ప్రజలు అఖండ ఘన స్వాగతం పలుకుతూ అండగా నిలిచారు. ప్రజలు ఏసమయంలనైనా ఏ సమస్య ఉన్నా నేరుగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు తెలిపితే సమస్య పరిష్కారం అవుతుంది అని ప్రజలకు భద్రత భరోసా కల్పించి ప్రజాదరణ పొందిన ఏకైక శాసనసభ్యుడుగా గురజాల జగన్మోహన్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు. చిత్తూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాలను తెలిసిన ప్రజానాయకుడు ఇటు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అటు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ స్వంత మానిఫెస్టోతో చిత్తూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే గురజాల జగన్మోహన్ ఆశయం ఆకాంక్ష. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందించారు. పార్టీలకు అతీతంగా వర్గవిబేదాలకు తావులేకుండా అందరికీ సేవ చేసే భాగ్యం కల్పించడంపై భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తారు. ప్రజల సమస్యల్ని స్వయంగా తెలుసుకోవడానికి కాల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజల సమస్యల్ని తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. హంగూ ఆర్భాటం లేకుండా ఒక సామాన్య కార్యకర్తగా నియోజకవర్గంలో పర్యటిస్తూ గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వంత మానిఫెస్టోతో చిత్తూరు నియోజకవర్గంలో వాడవాడలా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆదుకొని అండగా నిలిచి ప్రజాదరణ పొందారు. చిత్తూరు నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష ఆశయం గురజాల జగన్మోహన్ తో నెరవేరింది. రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా ప్రజల కష్టసుఖాలను తెలిసిన ప్రజానాయకుడు గురజాల జగన్మోహన్ చిత్తూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జిజెయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపట్టి ఆ ప్రజల కోరిక మేరకే గురజాల జగన్మోహన్ చేసిన చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా మొదటి లిస్ట్ లో గురజాల జగన్మోహన్ పేరును ప్రకటించడం నియోజకవర్గం ప్రజలందరూ ఏకమై పార్టీలకు కొలబతాలకతీతంగా గురిజాల జగన్మోహన్ ను చిత్తూర్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించడంతో ఒక సామాన్య కార్యకర్తగా నియోజకవర్గంలో పర్యటిస్తూ గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కాల్పనకు కృషి చేయడమే కాకుండా నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని ఆత్మీయతను సంపాదించుకున్న ప్రజానాయకుడు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు శ్రీ కనకదుర్గమ్మ తల్లి అనుగ్రహం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయుస్సు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని నియోజకవర్గ ప్రజలు ప్రార్థించారు.

## శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా దర్శనం, వసతి

**-మధ్యవర్తులు,దళారీల బెడద లేకుండా చర్యలు.**

**-ఇకపై ఆధార్‌తో శ్రీవారి సేవలు కల్పించేందుకు ప్రయత్నాలు - టీటీడీ**

**తిరుమల సూర్య వాస్తవం:** దేశ విదేశాల నుండి ప్రతిరోజు తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు టీటీడీ కల్పిస్తున్న దర్శనము, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా, మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా టీటీడీ భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్ సేవలు) మరియు ఆన్‌లైన్ (వెబ్ పోర్టల్) రెండింటిలోనూ అందించే సేవలను అనేక మంది వ్యక్తులు / మధ్యవర్తులు భక్తులను మోసం చేసి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్ లో (రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం, డిప్, వసతి, ఆర్జిత సేవాలు, వర్చువల్ సేవలు మొదలైనవి) మరియు ఆఫ్‌లైన్ లో (ఎస్ ఎస్ డి టోకెన్లు, వసతి) తదితర ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ సేవల బుకింగ్‌లపై ఇటీవల టీటీడీ విచారణ జరిపింది. ఇందులో ఒకే మొబైల్ నంబర్, మెయిల్ ఐడీలు ఉపయోగించి మధ్యవర్తులు బల్క్ బుకింగ్ పొందినట్లు విచారణలో తెలిసింది.

**మోసపూరిత బుకింగ్ లపై విచారణ :** ఈ ఏడాది తిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, గత ఏడాదిలో 12 మొబైల్ నంబర్లతో 124 గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయింది. అదేవిధంగా ఆన్‌లైన్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌ను ఉపయోగించి 807 వసతి బుకింగ్‌లు, ఆన్‌లైన్ ఒకే ఇమెయిల్ ఐడిని ఉపయోగించి 926 వసతి బుకింగ్‌లు,ఒకే మొబైల్ నంబర్‌ని ఉపయోగించి ఒక సంవత్సరంలో 1,279 డిప్ రిజిస్ట్రేషన్‌లు,ఒకే మెయిల్ ఐడిని ఉపయోగించి ఒక సంవత్సరంలో 48 డిప్ రిజిస్ట్రేషన్‌లు,ఒకే ఐడి ప్రూఫ్‌ని ఉపయోగించి 14 ఎస్ ఎస్ డి సర్వ సర్వదర్శనం టోకెన్‌లు పొందినారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, టీటీడీ అందిస్తున్న సేవలలో పారదర్శకతను మరింతగా పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సేవలను మరింత మెరుగుపరిచి ఆఫ్‌లైన్‌లో మరియు ఆన్‌లైన్‌లో టికెట్లు పొందే దళారులు మరియు మధ్యవర్తులపై టీటీడీ చర్యలు చేపట్టింది. ఇందులో బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్‌లు, మెయిల్‌లు మరియు ఐడి ప్రూఫ్‌లు రద్దు చేశారు. ఫేక్ మొబైల్ నెంబర్లు, మెయిల్ ఐడిలు, ఐడి ప్రూఫ్ లు ఉపయోగించి ఇప్పటికే బుక్ చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతించబడవు. బుకింగ్ రద్దు అయినట్లు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు తెలియజేయబడుతుంది. నిజమైన యాత్రికులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టీటీడీ కార్యాచరణ రూపొందిస్తుంది. దళారులు ఫేక్ మొబైల్, మెయిల్ మరియు ఐడి ప్రూఫ్‌లను ఉపయోగించి చేసిన బుకింగ్‌లపై కఠినమైన ఆంక్షలు విధించారు. సరైన ధృవీకరణ కోసం ఆధార్ సేవలను ఉపయోగించేలా టీటీడీ ప్రయత్నాలు చేపడుతోంది.

## నేడు కుల్లాయి స్వామి చిన్న సరిగెత్తు

**-రాత్రికి నడిపి కుల్లాయి స్వామి, దేవుళ్ళ గ్రామోత్సవం బిఒక్క రోజులోనే కుల్లాయి స్వామిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు**





**నార్పల సూర్య వాస్తవం:** కోర్కెలు తీర్చే కోనేటి రాయుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర గోవింద నామస్మరణతో పిలుచుకొని చిన్న సరిగెత్తు కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి కార్యనిర్వాహకులు రంగం సిద్ధం చేశారు శనివారం కుల్లాయి స్వామి నిత్యపూజ నివేదన సందర్భంగా దాదాపు 50 వేలమంది పైబడిన భక్తులు మహిమాన్వితుడు కుళ్ళయస్వామి,ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. రెండవ శనివారం సెలవురోజూ కావడంవల్ల భక్తులు పోటెత్తారు. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి సాకేతపురం శోభ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. ఆదివారం జరిగే చిన్న సరి గెత్తు కార్యక్రమం ప్రధాన ఘట్టం లో గ్రామంలోని ఆలయ అర్చకులు హూసెనప్ప ఇంటినుంచి ఉదయం 10 గంటల నుంచి తీసుకువచ్చి స్వామి వారికి సమర్పిస్తారు. అంతేగాక గ్రామస్తులు స్వామి మహిమ పొందడానికి పోర్లు దండాలను చేపట్టుతారు. హిందూ ముస్లింలు పకేరు మాల ధరిస్తారు. రాత్రికి నడిపి కుళ్ళాయి స్వామి తంతోటి పీర్ల దేవుళ్ళు కాశీం స్వామి, బార ఇమామ్ స్వామి, ఇమామ్ హుసేన్ పీర్ల దేవుళ్ళను గ్రామోత్సవం నిర్వహిస్తారు. అంతేగాక ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి ముక్కుబడులున్న భక్తులు చెక్కెర,ఎండుకొబ్బరి సమర్పించడం తో పాటు,మకాణం ముందున్న




అగ్నిగుండంలో వేయడానికి గత రెండు రోజులనుండి కోత కోసిన మొద్దు దుంగలను దేవాలయ పరిసర ప్రాంతాలకు తీసుకువస్తారు. ఒకవైపు కుల్లాయ స్వామి మకాణంలో చెక్కర చది వింపులు జర్గుతుండగా మరోక వైపుఅంజనేయ స్వామి దేవాలయంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులను అలరించడానికి రకరకాల అంగల్లు శనివారమే సిద్ధం చేసుకున్నారు. పారిశుధ్యం,చర్యలు ఎంపీడీఓ రాముడు,ఆధ్వర్యంలో ఈఓర్డు శైలజ రాణి ప్రత్యేక బృందం శుద్ది చేయిస్తున్నారు. ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. వైద్య శాఖ, ఐసిడిఎస్ వారు శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ సాకేత పురం శోభ , డిఎస్పీ వెంకట శివారెడ్డి,ఎస్ఐ లు రాజశేఖర్ రెడ్డి,ఈశ్వరయ్య,దాసు, సర్పంచ్ రమణ కుమారి శివయ్య,గ్రామపెద్దలు ఓబులేసు,రాజన్న,చేకెన్ రాజన్న,డీలర్ రాజన్న,లింగామయ్య,ఎంపీటీసీ రాజారెడ్డి,పంచాయితీ కార్యదర్శి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల డిసిఓగా తోట పద్మజ



**చిత్తూరు సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా గురుకుల పాఠశాలలకు సంబంధించి డిసిఓగా పద్మజ బాధ్యతలను స్వీకరించనున్నారు. చిత్తూరు జిల్లా డిసిఓగా విధులు నిర్వహిస్తున్న జయ భారతి ఇటీవల పదవి విరమణ పొందడంతో, విజయనగరం డిసిఓగా విధులు నిర్వహిస్తున్న పద్మజను చిత్తూరు జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## కుటుంబ సలహా కేంద్రం ప్రారంభం

**చిత్తూరు సూర్య వాస్తవం:** చిత్తూరు నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్లో కుటుంబ సలహా కేంద్రాన్ని ఎస్పీ మణికంఠ చందోలు ప్రారంభించారు. మహిళల్లో మనోధైర్యాన్ని నింపడానికి వారి సమస్యలను వినిపించడానికి ఇది ఒక వేదికగా ఉంటుందన్నారు. మహిళల సమస్యల పరిష్కారానికి ఈ కేంద్రం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. బాధితులకు మహిళా పోలీసులు అండగా ఉంటారని.. మహిళలు ధైర్యంగా వారి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## అపరిష్కృత అన్నమయ్య సంకీర్తనల పరిష్కారానికి చర్యలు : టీటీడీ ఈవో

**తిరుమల సూర్య వాస్తవం:** పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారు రచించిన 32 వేల సంకీర్తనలలో, కొన్ని వేల సంకీర్తనలు మాత్రమే పరిష్కరించబడ్డాయని, ఇంకను అపరిష్కృతంగా ఉన్న సంకీర్తనలను పరిష్కరించి జన బాహుళ్యం లోనికి తీసుకురావాలని టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులను కోరారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీ ఆల్ ప్రాజెక్టుల అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అన్నమాచార్య సంకీర్తనలకు మరింత ప్రాచుర్యం కల్పించాలన్నారు. ఇప్పటివరకు అన్నమయ్య రచించిన 32 వేల సంకీర్తనలలో ఎన్ని సంకీర్తనలు పరిష్కరించారు, ఇంకా ఎన్ని సంకీర్తనలు పరిష్కరించాలి, పరిష్కరించడానికి ఎంత సమయం పడుతుంది అనే అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలను, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, నాలాయర దివ్య ప్రబంధ ప్రాజెక్టు, శ్రీనివాస కళ్యాణం మరియు వైభోత్సవాల ప్రాజెక్ట్, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థ, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు, పురాణ ఇతిహాస ప్రాజెక్టు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు, శ్రీ సారంగపాణి ప్రాజెక్టు, టీటీడీ ప్రచురణ విభాగంపై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవోకు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో జేఈఓ శ్రీమతి గౌతమి, హెచ్ డిపిపి ప్రోగ్రాం అధికారి శ్రీ రాజగోపాల్, దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ ఆనంద తీర్థ చార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు శ్రీ విభీషణ శర్మ, సంబంధిత ప్రాజెక్టుల అధికారులు పాల్గొన్నారు.

# నిన్న అయోధ్య.. నేడు బద్రినాథ్ ఎన్నికలో బీజేపీ ఘోర ఓటమి

**- మతం అంటే చిరాకు పడుతున్న జనం**

కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే వస్తోన్నాయి. అలాంటి ఇలాంటి దెబ్బలు కాదు. హైఓల్టేజ్ షాక్ కొడుతోందా పార్టీకి. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోలేని దుస్థితికి దిగజారింది బీజేపీ. ఎన్డీఏ సంకీర్ణ కూటమి భాగస్వామ్య పక్షాల మద్దతుతో బొటాబొటి మెజారిటీతో ఏలుతోంది. ఆ ఓటమి అనేది ఇంకా వీడలేదు. వెంటాడుతూనే వస్తోంది. దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి ఘోర పరాజయాలే ఎదురయ్యాయి. 13 నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఆధిక్యతలో ఉన్నది రెండు చోట్లే. 10 చోట్ల ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అభ్యర్థులు భారీ మెజారిటీతో లీడ్‌లో కొనసాగుతున్నరు. కొన్ని చోట్ల విజయం సాధించారు. దేవభూమిగా పేరున్న ఉత్తరాఖండ్‌లోని బద్రినాథ్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ ఓడిపోయింది. ఆ పార్టీకి ఇక్కడ వరుసగా రెండో ఓటమి. అలాగే- మంగళౌర్ ఉప ఎన్నికలో కూడా పరాజయం పాలైంది. అధికారంలో ఉన్నప్పటికీ ఈ రెండు నియోజకవర్గాల్లో గెలవలేకపోయింది కాషాయపార్టీ. ఈ రెండు చోట్లా కాంగ్రెస్ అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. బద్రినాథ్ అసెంబ్లీలో కాంగ్రెస్ అభ్యర్థి లఖ్‌పత్ సింగ్ బుటోలా.. తన సమీప ప్రత్యర్థి, బీజేపీకి చెందిన రాజేంద్రసింగ్ భండారిపై 5,224 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2022 నాటి ఎన్నికల్లో ఇదే రాజేంద్రసింగ్ భండారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత పార్టీ ఫిరాయించారు. తన శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి, బీజేపీ కండువా కప్పుకొన్నారు. ఆయన రాజీనామా వల్ల బద్రినాథ్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అవసరమైంది. ఫలితం మాత్ర రివర్స్ అయింది. బీజేపీ అభ్యర్థిగా రాజేంద్రసింగ్ భండారి ఓడిపోయారు. పార్టీ ఫిరాయింపును ఓటర్లు హర్షించలేదు. కాంగ్రెస్ అభ్యర్థి లఖ్‌పత్ సింగ్ బుటోలాకే జైకొట్టారు. సాక్షాత్ శ్రీమహావిష్ణువు బద్రినాథుడిగా వెలిసిన ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం బద్రినాథ్. ఇక్కడ బీజేపీ ఓడిపోవడం చర్చనీయాంశమౌతోంది. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఫలితమే వెలువడిన విషయం తెలిసిందే. అయోధ్య అసెంబ్లీ పరిధిలోకి వచ్చే ఫైజాబాద్ లోక్‌సభ ఎన్నికలో కూడా బీజేపీకి చేదు అనుభవమే ఎదురైంది.



# జూన్ 25 ను రాజ్యాంగ హత్యా దినంగా మోడీ ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం

ప్రొద్దుటూరు సూర్య న్యూస్ జూలై 13: దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది మోడీ ప్రభుత్వ వైఖరి అని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇన్చార్జి నజీర్ తెలిపారు. మోడీ ప్రభుత్వం దొంగే దొంగా దొంగా అని అరిచినట్లుందన్నారు. బయట నుండి గాని, అంతర్గతంగా గాని దేశ భద్రతకు ప్రమాదం పొంచి ఉన్నప్పుడు ఎమర్జెన్సీ నీ ప్రకటించ వచ్చని భారత రాజ్యాంగం ఆర్టికల్ 352లో స్పష్టంగా పేర్కొనబడిం దన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారం 1962 చైనా దురాక్రమణ సందర్భంగా ఎమర్జెన్సీ ప్రకటించబడింది. పరిస్థితి చక్క బడ్డాక ఎమర్జెన్సీ నీ ఎత్తివేయడం జరిగింది అని గుర్తు చేశారు. ఇదే విధంగా 1971 లో పాకిస్థాన్ తో యుద్ధం కారణంగా ఎమర్జెన్సీ ప్రకటించబడింది. పరిస్థితి చక్క బడ్డాక ఎమర్జెన్సీ ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా రాజకీయ, సామాజిక అశాంతి, ఆర్థిక సవాళ్లు, అంతర్గత అలజడి కారణంగా 1975 జూన్ 25న నాటి భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ఎమర్జెన్సీ ప్రకటించారు, 1975 జులై 4న సుప్రీమ్ కోర్టు ఎమర్జెన్సీ నీ సమర్థించింది, 1977 జనవరి 18న పరిస్థితులు చక్కబడ్డాక ఇందిరమ్మ ఎన్నికలకు పిలుపు ఇచ్చింది, 1977 మార్చిలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయి. ఇందిరమ్మ ఓడిపోయింది, జనతా పార్టీ గెలిచింది,ఇందిరమ్మ ఓటమిని హుందాగా అంగీకరించి, 1977 మార్చి 21 న ఎమర్జెన్సీ నీ ఎత్తివేసి జనతా పార్టీకి అధికారాన్ని అప్పగించిందని, ఆ ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 42 ఎంపీ స్థానాలను గాను 41 ఇందిరా కాంగ్రెస్ గెలిచింది. దీనిని బట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎమర్జెన్సీ కి బ్రహ్మరథం పట్టినట్లు అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నీ విధించడం, ఎన్నికలు నిర్వహించడం, ఎమర్జెన్సీ నీ ఎత్తివేయడం ఇవన్నీ కూడా రాజ్యాంగం లోని 352 ఆర్టికల్ ప్రకారమే జరిగాయని తెలిపారు. అలాంటప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేసినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం మోడీ పాలనలో గత 10 సంవత్సరాలుగా అప్రకటిత ఎమర్జెన్సీ రాజ్యాంగ వ్యతిరేకంగా అమలు అవుతుంది, ఐటీ, ఈడి, సీబీఐ, ఎన్ఐఏ, ఎలక్షన్ కమీషన్, మీడియా, న్యాయ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని, మోడి ప్రభుత్వం ప్రతి రోజూ రాజ్యాంగాన్ని హత్య చేస్తోంది ఆ ప్రకారంగా చూస్తే మోడీ పాలనలో జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రతి రోజును రాజ్యాంగ హత్యా దినంగా/సంవిధాన్ హత్యా దివస్ గా ప్రకటించాల్సి వస్తుందని వివరించారు.




## శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీగా రత్న ఐపీఎస్ నియామకం



# కుష్ఠ వ్యాధి నిర్మూలనకు నడుం బిగించాలి, ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య

**చాపాడు, సూర్య వాస్తవం:**మండలంలోని ఖాదర్ పల్లె సచివాలయం పరిధిలో నాగులపల్లె గ్రామంలో డిసబిలిటీ ప్రీవెన్షన్ మెడికల్ రిహాబిలిటేషన్( డిపిఎంఆర్ )క్యాంపు లో కుష్ఠ వ్యాధిగ్రస్తునికి సూచనలు, సలహాలు, ఇచ్చి ఎలా ఆరోగ్యం కాపాడుకోవాలో చెప్పి అవగాహన కల్పించిన మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య,లెప్రసి నోడల్ పర్సన్ బాబురెడ్డి, అలాగే ఎల్సిడిసి ప్రోగ్రామ్ (జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం జులై నెల 18 వ తేదీ నుండి ఆగష్టు నెల రెండవ తేదీ వరకు జరిగితుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా రాఘవయ్య, బాబురెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి కుష్ఠ వ్యాధిపై సర్వే చేస్తారని, చాపాడు మండలాన్ని కుష్ఠ వ్యాధి రహిత మండలంగా ఉండేటట్లు ప్రజలు సహకరించాలని వారు కోరారు. కుష్ఠ వ్యాధి మైకో బ్యాక్టీరియం" లెప్రి " అనే క్రిమి ద్వారా సోకుతుందని వారు తెలిపారు. కుష్ఠ వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చలు, పాలి పోయిన మచ్చలు నొప్పి లేని మచ్చలు, దురద లేని మచ్చలు, మొద్దుబారిన మచ్చలు కుష్ఠ వ్యాధి కావచ్చుని వారు తెలియజేశారు. ఆరోగ్య కార్యకర్తలు మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని, దాగి ఉన్న కుష్ఠ వ్యాధి కేసులను బయటికి తీయాలనీ, చాపాడు మండలాన్ని కుష్ఠ రహిత మండలంగా చేద్దామన్నారు. కుష్ఠ వ్యాధిగ్రస్థులకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభించే "బహుళ ఔషద చికిత్స " (యండి టి )తో కుష్ఠ వ్యాధి పూర్తిగా నయమౌతుందని, అపోహలు వద్దే వద్దు, పాపం, శాపం,వలన కుష్ఠ వ్యాధి రానే రాదని వారు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఏ యన్ యం ఆరోగ్య మేరీ, ఆశా కార్యకర్త గౌతమి, ప్రజలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న పటాన్ చేరు ఎమ్మెల్యే



**హైదరాబాద్ సూర్య వాస్తవం :** తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్ లు తగులుతున్నాయి, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు , ఒక్కొక్కరు హస్తం గూటికి చేరుతున్నారు. తాజాగా శనివారం మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి సిద్ధమయ్యారు. పటాన్ చేరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కాసేపట్లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటిలోకి చేరబోతున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే లు ఇదివరకే 9 మంది కాంగ్రెస్ పార్టీ చేరారు. గూడెం మహిపాల్ రెడ్డి చేరికతో ఆ సంఖ్య పదికి చేరింది.




# మళ్ళీ ఫిట్ అయ్యా



ప్రపంచ వ్యాప్తంగా విడుదలకాబోతోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ నభా నటేష్ మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు.

**మళ్ళీ కమ్ బ్యాక్.. వరుస అనౌన్స్‌మెంట్స్.. ఎలా ఫీలౌతున్నారు?**

దాదాపు రెండేళ్ళుగా నా నుంచి సినిమా రాలేదు. థియేటర్స్‌లో ప్రేక్షకులు నన్ను చూడటానికి, నేను నన్ను థియేటర్స్‌లో చూసుకోవడానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. ప్రేక్షకులకి నా ఎనర్జీ ఇష్టం. యాక్సిడెంట్ వలన నా సోల్డర్‌కి గాయమైంది. మళ్ళీ ఫిట్ అయి మునుపటి ఎనర్జీ వచ్చిన తర్వాతే స్క్రీన్ మీద కనిపించాలని అనుకున్నాను. అందుకే బ్రేక్ వచ్చింది. ఇప్పుడు 'డార్లింగ్'తో మళ్ళీ ప్రేక్షకులు ముందుకు రావడం చాలా ఆనందంగా వుంది.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ ఈ కథ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

స్క్రిప్ట్ చాలా నచ్చింది. నా పాత్ర అయితే ఇంకా నచ్చింది. ఇది ఛాలెంజింగ్ రోల్. ఇప్పటివరకూ ఇలాంటి రోల్ చేయలేదు. స్ప్లిట్ పర్సనాలిటీ వున్న ఈ పాత్రని పెర్ఫార్మ్ చేయడం ఛాలెంజింగా అనిపించింది. కామెడీ, లవ్ స్టోరీ ఎంటర్‌టైనర్‌లో ఇలాంటి క్యారెక్టర్ పెట్టడం చాలా ఇంట్రస్టింగ్‌గా అనిపించింది. అశ్విన్ ఈ స్క్రిప్ట్ చెప్పినప్పుడు చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. మంచి కథ కోసం ఎదురుచూస్తున్న సమయంలో వచ్చిన అద్భుతమైన స్క్రిప్ట్ 'డార్లింగ్'.

**ఎనర్జిటిక్ రోల్స్ చేయడానికే ఇష్టపడతారా?**

ఎంటర్‌టైనింగ్‌గా వుండే రోల్స్‌ని పిక్ చేయడానికి ఇష్టపడతాను. ఎంటర్‌టైనింగ్‌గా వుండే సినిమాలంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి ఫన్ అండ్ ఎంటర్టైనింగ్ సినిమాలు చూస్తూనే పెరిగాను.

**ఈ సినిమాలో ఫన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ ఎలా వుంటాయి?**

'డార్లింగ్' ఫన్, లవ్, ఫ్యామిలీ డ్రామా, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ వున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్.

**స్ప్లిట్ పర్సనాలిటీ యాక్టింగ్ కోసం హోం వర్క్ చేశారా?**

ఒక సినిమాలో రెండు డిఫరెంట్ పాత్రలు చేస్తున్నాననే జోన్‌లో అప్రోచ్ అయ్యాను. ఇందుకోసం చాలా హోం వర్క్ చేశాను. స్ప్లిట్ పర్సనాలిటీ పాత్రలు వున్న చాలా సినిమాలు చూశాను. అలాగే చెన్నై నుంచి ఒక యాక్టింగ్ స్పెషిలిటేటర్ కూడా వచ్చారు.

**'డార్లింగ్' స్క్రిప్ట్ విన్న తర్వాత మీ ఫస్ట్ రియాక్షన్?**

కథ విన్న వెంటనే సెట్స్‌కి వెళ్లి చేసేద్దామని ఫిక్స్ అయిపోయా (నవ్వుతూ). అశ్విన్ అద్భుతమైన నేరేటర్. తను చెప్పినప్పుడే సినిమా ఎంత అద్భుతంగా వుంటుందో అర్థమైంది.

**ప్రియదర్శితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ప్రియదర్శితో కలిసి వర్క్ చేయడం చాలా బావుంది. మాఇద్దరి మధ్య నడిచే కథ. నా యాక్షన్‌కి ఆయన రియాక్షన్ చాలా ఇంపార్టెంట్. మా కెమిస్ట్రీ అద్భుతంగా వర్క్ అయ్యింది. తను చిల్ పర్సన్. తన కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా ఉంటుంది.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ గురించి?**

అశ్విన్ చాలా క్లారిటీ వున్న దర్శకుడు. అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. తను ఈ సబ్జెక్ట్‌ని హ్యాండిల్ చేసిన విధానం అద్భుతం అనిపించింది. తను కథ చెప్పినప్పుడే సినిమాని విజువలైజ్ చేయగలిగాను.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతల గురించి?**

వెరీ నైస్ ప్రొడ్యూసర్స్. సినిమాకి కావాల్సిన ప్రతీది ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. యూనిక్ స్క్రిప్ట్స్‌పై నమ్మకం పెడతారు. అలాంటి పాషన్ వున్న నిర్మాతలతో పని చేయడం ఆనందంగా వుంది.

**మ్యూజిక్ డైరెక్టర్ వివేక్ సాగర్ గురించి?**

వివేక్ సాగర్ నా ఫేవరేట్ మ్యూజిక్ డైరెక్టర్. నా కెరీర్‌లో ఫస్ట్ టైం సోలో ట్రాక్ 'డార్లింగ్'లో దొరికింది. ఈ పాట అద్భుతంగా వచ్చింది. అలాగే ఇందులో పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. బీజీఎం కూడా అద్భుతంగా చేశారు.

**మీకు ఏ జోనర్ చిత్రాలు ఇష్టం?**

నాకు అన్ని రకాల సబ్జెక్ట్స్ ఇష్టం. ప్రతిసారి కొత్తగా చేయాలనే తాపత్రయం ఉంది.

**మీకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

'డార్లింగ్'లో చేసిన రోల్ నా డ్రీమ్ రోల్

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

'స్వయంభూ'లో ఓ మంచి పాత్ర చేస్తున్నాను. మరో రెండు సినిమాలు డిస్కర్షన్‌లో వున్నాయి. ప్రస్తుతం 'డార్లింగ్' రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాను.

## కథా చర్చల్లో 'వీరమాస్'

రవితేజ హీరోగా 'పవర్' చిత్రంతో దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయమయ్యారు కె.ఎస్.రవీంద్ర. ఆ తరవాత మాస్, కమర్షియల్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు. చిరంజీవితో తీసిన 'వాల్తేరు వీరయ్య' పెద్ద హిట్ అయ్యింది. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణతో ఓ సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రానికి 'వీరమాస్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ సినిమా తర్వాత బాబీ తీసే సినిమాపై క్లారిటీ వచ్చింది. మరోసారి ఆయన రవితేజతో సినిమా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. వీరిద్దరి కాంబోలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశాలున్నాయని అంటున్నారు. ప్రస్తుతం కథా రచ్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో వరుసగా సినిమాలు చేస్తున్నారు రవితేజ. 'ధమాకా'తో వీరి కాంబో బాగా సెట్ అయ్యింది.



## ప్రేమ యుద్ధం

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే! ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా నటిస్తున్నాడు. అందుకే ఈ టైటిల్ పెడితే బాగుంటుందని చిత్రబృందం భావిస్తోందట. ప్రస్తుతానికి ఇదే ఈ సినిమా వర్కింగ్ టైటిల్. దీనికంటే మంచి టైటిల్ ఆలోచన వస్తే.. దాన్నే ఫిక్స్ చేస్తారట. లేదా 'ఫౌజీ' టైటిల్‌నే ఖరారు చేస్తారట. 1947 కంటే ముందు సాగే కథ ఇది. ప్రభాస్ బ్రిటీష్ సైన్యంలో ఓ సోల్జర్‌గా కనిపించనున్నాడు. యుద్ధ నేపథ్యం ఉన్నా హను స్టైల్‌లో సాగే అందమైన ప్రేమకథ కూడా ఇందులో మేళవించబోతున్నారని వినికిడి. కథానాయికగా చాలా పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 'సీతారామం' ఫేమ్ మృణాళ్ ఠాకూర్ పేరు దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే కొన్ని బాణీలు సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. మైత్రీ మూవీస్ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.




## తొలి రోజు రూ.12 కోట్లు

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో భారతీయుడు సీక్వెల్‌గా వచ్చిన భారతీయుడు-2 చిత్రం శుక్రవారం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి విదితమే. మిక్స్ డ్ టాక్ సంపాదించుకున్న ఈ సందేశాత్మక చిత్రం తొలి రోజు వసూళ్లు వివరాలు వెల్లడయ్యాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో భారతీ యుడు-2 రూ.12 కోట్లు రాబట్టింది. అటు, అమెరికాలో ప్రీమియర్ షోల ద్వారా రూ.8.34 కోట్లు వసూలు చేసింది. కాగా, ఈ చిత్రం విడుదలకు ముందు భారీగా బిజినెస్ చేసిన నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఇంకా వసూళ్లు పెరిగితేనే చిత్రం బ్రేక్ ఈవెన్‌కు వస్తుందని ట్రేడ్ వర్గాలంటున్నాయి. రెండున్నర దశాబ్దాల కిందట వచ్చిన భారతీ యుడు చిత్రం ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ చిత్రానికి సీక్వెల్ గా భారీ బడ్జెట్ తో లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ బ్యానర్లపై భారతీయుడు-2 చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చ్రితంలో కమల్ హాసన్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, సముద్రఖని తదితరులు నటించారు. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు.

## షూటింగ్ పోస్ట్‌పోన్

అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వస్తున్న 'పుష్ప 2' సినిమాకి ఇంకా కష్టాలు తొలగిపోలేదు అనిపిస్తోంది. ఎందుకంటే ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టి సుమారు రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఇంకా పూర్తి కాలేదు. 'పుష్ప' సినిమాకి సీక్వెల్ గా వస్తున్న 'పుష్ప 2' డిసెంబర్ లో విడుదలవుతోంది. ముందుగా అనుకున్న ప్రకారం అయితే ఈ సినిమా ఆగస్టు 15న విడుదలవ్వాల్సి వుంది, కానీ చిత్రీకరణ ఇంకా చాల జరపాల్సి ఉండటంతో విడుదల వాయిదా పడింది. ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ తన మిత్రుడు కోసం నంద్యాల వెళ్లి ప్రచారం చేసిన దగ్గర నుంచి అల్లు అర్జున్ పై కొంచెం నెగటివిటీ మొదలైంది. ఆ తరువాత మెగా కుటుంబం అతన్ని దూరంగా పెట్టింది. పవన్ కళ్యాణ్, మెగా స్టార్ చిరంజీవి ఇంటికి వచ్చినప్పుడు మెగా కుటుంబ సభ్యులు అందరూ హాజరయ్యారు కానీ, అల్లు కుటుంబ సభ్యులు ఒక్కరూ కనపడలేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన దగ్గర నుండి అల్లు అర్జున్ ని ట్రోల్ చెయ్యడం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో అతని 'పుష్ప 2' ఆగస్టు 15న విడుదలవ్వాల్సి వుంది, కానీ అనూహ్యంగా ఆ సినిమా డిసెంబర్‌కి వాయిదా పడింది. అంతే ఇంకేముంది అంతవరకు చాలా జోరుగా చిత్రీకరణ జరుపుతూ వున్న యూనిట్ సభ్యులు, వాయిదా పడటంతో చిత్రీకరణ కూడా నెమ్మదిగా చెయ్యాలని అనుకున్నారు, తరువాత కాన్సిల్ కూడా అయింది. ఇలా ఈ సినిమాకి ఇప్పుడు సినిమా కష్టాలు మొదలయ్యాయి. తాజాగా తెలిసిన వార్త ఏంటంటే అల్లు అర్జున్ తన గెడ్డం ట్రిమ్మింగ్ చేసుకున్నాడు అని అంటున్నారు. ఈ సినిమాలో పుష్ప పాత్ర వేస్తున్న అల్లు అర్జున్ కి గెడ్డం చాలా ఒత్తుగా ఉండాలి, అందుకని అతని గడచిన కొన్ని సంవత్సరాల నుండి ఒత్తుగా గెడ్డం బాగా పెంచుకొని చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఎప్పుడైతే ఈ సినిమా నిరవధికంగా వాయిదా పడిందో అతను కూడా ఎంతకాలం ఈ గెడ్డం అని ట్రిమ్మింగ్ చేసుకున్నట్టుగా భోగట్టా.



## విశ్వంభర కోసం కీరవాణి టీం

మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డబ్బింగ్ పనులు ఓ వైపు.. మ్యూజిక్ కంపోజింగ్ ఇంకో వైపు.. షూటింగ్ మరో వైపు అంటూ ఫుల్ బిజీగా యూనిట్ తిరుగుతూ పని చేస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి విశ్వంభరను దించాలని వశిష్ట చాలానే కష్టపడుతున్నాడు. చెప్పిన టైంకి సినిమాను వదలాలని మాత్రం ఫిక్స్ అయ్యాడు. అందుకే ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్ని పనుల్ని తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నాడు. ప్రస్తుతం యూనిట్ బెంగళూరుకి షిఫ్ట్ అయింది. విశ్వంభర మ్యూజిక్ సిట్టింగ్స్ చిరు ఇంట్లో పాతకాలం పద్ధతిలో జరుగుతున్నాయన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఈ టీం అంతా కూడా బెంగళూరుకి వెళ్లినట్టుగా కనిపిస్తోంది. చిరుకి అక్కడ ఉన్న ఫాంలో ఈ సిట్టింగ్స్ జరుగుతున్నాయనిపిస్తోంది. విశ్వంభర కోసం కీరవాణి తన సింగర్ల టీంని కూడా దించాడు. రాహుల్ సిప్లిగంజ్ అయితే చిరంజీవితో ఫోటో దిగిన ఎమోషనల్ మూమెంట్‌ను పంచుకున్నాడు. విశ్వంభర కోసం కీరవాణి ఏదో పెద్దగానే ప్లాన్ చేస్తున్నాడు. రాజమౌళి మహేష్ ప్రాజెక్ట్ ఇంకా ఆలస్యం అవుతుండటంతో కీరవాణి తన పూర్తి ఫోకస్‌ను విశ్వంభర మీద పెట్టినట్టుగా ఉన్నాడు. త్వరగా ఈ విశ్వంభర కంపోజింగ్‌ను పూర్తి చేయాలని చూస్తున్నట్టుగా కనిపిస్తోంది. చిరంజీవి అయితే ఈ మూవీ షూటింగ్‌లో ఫుల్ ఎనర్జీగా,



మరింత యంగ్‌గా కనిపిస్తున్నాడు. చిరంజీవితో అయితే కొత్త ప్రపంచాన్ని వశిష్ట క్రియేట్ చేయబోతోన్నాడని మెగా ఫ్యాన్స్ అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆచార్య, గాడ్ ఫాదర్, భోళా శంకర్ ఇలా వరుసగా అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతూ వచ్చాయి. వాల్తేరు వీరయ్య మాత్రమే మెగా ఫ్యాన్స్‌కి కాస్త ఊపిరినిచ్చింది. ఈ మూవీ సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. దాదాపు 250 కోట్ల గ్రాస్‌తో చిరంజీవి కొత్త రికార్డులు క్రియేట్ చేశాడు. మరి ఈ విశ్వంభరతోనూ ఇలాంటి కొత్త రికార్డులే క్రియేట్ చేస్తాడని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సినిమాకి కాస్త పాజిటివ్ టాక్ వచ్చినా మూడు, నాలుగు వందల కోట్లు ఈజీగా వస్తాయని అనుకుంటున్నారు.



## నిద్రలేని రాత్రులు గడిపా!

ఓటీటీలో మీర్జాపూర్ సిరీస్‌లు ఎంతగా విజయం సాధించాయో తెలిసిందే! లేటెస్ట్‌గా స్ట్రీమింగ్ అయినా 'మీర్జాపూర్ 3' కూడా సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోంది. అందులో కీలక పాత్రలో నటించిన అలీ ఫజల్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి చెప్పుకొచ్చారు. అలాగే 'మీర్జాపూర్' సక్సెస్ గురించి ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. "నటుడిని కావాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. నేనొక బాస్కెట్‌బాల్ ప్లేయర్‌ని. దేశం తరఫున ఆడాలని చిన్నతనంలోనే ఎన్నో కలలు కన్నా. స్కూల్ డేస్‌లో నాకొక ప్రమాదం జరిగింది. భుజానికి తీవ్ర గాయమైంది. విరామం తర్వాత తిరిగి బాస్కెట్‌బాల్ ఆడేందుకు ప్రయత్నించినప్పటికీ గాయం వల్ల అది వీలుపడలేదు. ఆటలకు దూరంగా ఉండాలని వైద్యులు చెప్పడంతో నటన వైపు అడుగులు వేశా. ఆ సమయంలో నేనెంతో బాధపడ్డా. నిద్ర లేని రాత్రుళ్లు గడిపాను. మీర్జాపూర్' చేసినప్పుడు అది వర్కౌట్ అవుతుందని, ఇంతటి ఘన విజయాన్ని అందుకుంటుందని మేము ఊహించలేదు. ఆ సిరీస్ రిలీజయ్యాక కొన్నిరోజులపాటు ఎలాంటి టాక్ లేదు. వారం రోజుల తర్వాత షో ఊపందుకుంది. ఆనాటి నుంచి మేము వెనక్కి తిరిగి చూసుకోలేదు. విశేష ప్రేక్షకాదరణతో సూపర్‌హిట్ షోగా గుర్తింపు తెచ్చుకుంది. విదేశాల్లో ఇలాంటి కంటెంట్‌తో ఎన్నో సినిమాలు, షోలు వస్తున్నాయి. అందువల్లనే దీనిలో యాక్ట్ చేయడానికి భయపడలేదు" అని అలీ అన్నారు. ఈ సిరీస్‌లో అలీ గుడ్డూ భయ్యాగా నటించారు. 'మీర్జాపూర్ 1, 2' సిరీస్‌లకు కొనసాగింపుగా ఈ నెల5న 'మీర్జాపూర్ 3' ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఓటీటీలో రికార్డు వ్యూస్ సాధించింది. ప్రైమ్ వీడియోలో విడుదలైన వారాంతంలో అత్యధిక వ్యూస్ సొంతం చేసుకున్న సిరీస్‌గా నిలవడమే కాదు, గతంలో వచ్చిన 'మీర్జాపూర్ 2' రికార్డును సైతం బద్దలు కొట్టింది




